## తెలంగాణ జన సమితికి రాజీనామా..

- కోదండరామ్‌కు లేఖ పంపిన ఆకుల సతీశ్-రజనీ దంపతులు
- త్వరలో బీఆర్ఎస్‌లో చేరిక



రాజీనామా లేఖను చూపుతున్న ఆకుల సతీశ్,రజిని దంపతులు

జనగామ, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు, జనగామకు చెందిన ఆకుల సతీశ్ కుమార్, ఆయన సతీమణి మాజీ కౌన్సిలర్, తెలంగాణ జన సమితి రాష్ట్ర మహిళ నాయకురాలు ఆకుల రజిని సోమవారం ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు వారు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్‌కు లేఖను పంపించారు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి ప్రత్యేక రాష్ట్ర సాధనలో కోదండరామ్‌తో కలిసి పోరాటంలో భాగస్వాములయ్యారు. కోదండరామ్‌కు అత్యంత సన్నిహితుడుగా ఉన్న ఆకుల సతీశ్ కుమార్ దంపతులు త్వరలో బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు తెలుస్తుంది. జనగామ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపు కోసం వీరిద్దరు క్రియాశీలంగా పాల్గొనాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం.



జనగామలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మేకల రాంప్రసాద్

## పల్లాను భారీ మెజార్టీతో గెలిపించాలి

**జనగామ మున్సిపల్ వైస్ చైర్మన్ రాంప్రసాద్**

జనగామ చౌరస్తా, అక్టోబర్ 30 : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణ కేంద్రంలోని 23వ వార్డు బీరప్ప గుడి ఏరియాలో పల్లాకు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేదలు, బడుగు, బలహీనవర్గాల కోసం సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రాంప్రసాద్ ఓటర్లకు వివరించారు. ప్రతి ఇంటికి బీఆర్ఎస్ ఎన్నికల మానిఫెస్టో కర పత్రాలను పంపిణీ చేశారు. రాంప్రసాద్ మాట్లాడుతూ పల్లాకు ప్రజల ఆశీర్వాదం ఉందని, ఈ ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తారని తెలిపారు. ఇందుకు బీఆర్ఎస్ శ్రేణులు నిరంతరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ 23వ వార్డు అధ్యక్షుడు కుమార్, ప్రధాన కార్యదర్శి పంతులు అరుణ, సోషల్ మీడియా ఇన్‌చార్జి మహేశ్‌కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తరిగొప్పులలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

## సమస్యాత్మక కేంద్రాల్లో భారీ పోలీస్ బందోబస్తు

**జనగామ ఏసీపీ దేవేందర్‌రెడ్డి**

తరిగొప్పుల, అక్టోబర్ 30: అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు భారీ పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నామని, సమస్యాత్మక ప్రాంతాల్లో అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని జనగామ ఏసీపీ దేవేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో స్థానిక ఎస్సై దూదిమెట్ల నరేశ్ నేతృత్వంలో స్పెషల్ పార్టీ పోలీసులతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు అందరూ పాటించాలని ఆయన కోరారు. లేకుంటే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ సాయిరమణ, ఎస్సై సతీశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# అర్రాస్ పెట్టేది కాంగ్రెస్.. అభివృద్ధి చేసేది బీఆర్ఎస్

- సీఎం కేసీఆర్ పాలనలోనే రాష్ట్రంలో ప్రగతి
- విపక్షాల మాటలను ప్రజలు నమ్మొద్దు
- బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- నర్మెట మండలంలో ఎన్నికల ప్రచారం
- పాల్గొన్న ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య



మాన్‌సింగ్‌తండాలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో గిరిజనులతో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీ మాలోత్ కవిత

నర్మెట, అక్టోబర్ 30: 'దేశంలో ఎక్కడాలేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నది బీఆర్ఎస్ పార్టీ.. కానీ ప్రజా సంక్షేమాన్ని అర్రాస్ పెట్టేది కాంగ్రెస్ పార్టీ ..' అని బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గండిరామవరం, మాన్‌సింగ్ తండా, దొంగచెలిమెతండా, ఆగపేట, ఇసుకబాయి తండా, మచ్చుపహాడ్, సూర్యబండతండా, లోక్యతండాలో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలు, తండాల్లో ప్రజలు డప్పు చప్పుళ్ల మధ్య నృత్యాలు చేస్తూ బ్రహ్మరథం పట్టారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై మంగళహారతులతో స్వాగతం పలికారు. గండిరామవరం గ్రామంలో స్థానికులు పలు సమస్యలను పల్లా దృష్టికి తీసుకెళ్లగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. డీసీ తండా, దొంగచెలిమెతండా, ఇసుకబాయితండా ప్రచారంలో ఎంపీ మాలోత్ కవిత, రైతుబంధు సమితి చైర్మన్, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పాల్గొని మాట్లాడారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి విజన్‌తో పనిచేస్తున్నారని అన్నారు. పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే బీఆర్ఎస్ పథకాలను అర్రాస్ పెడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణలో అమలయ్యే పథకాలను ఎందుకు అమలు చేయడం లేదో ఆ పార్టీ నాయకులు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ప్రజలకు సేవ చేయడంలో పోటీ పడాలే తప్ప అసత్య ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. వ్యవసాయానికి సీఎం కేసీఆర్ ఉచితంగా 24 గంటల కరెంట్ ఇస్తుంటే దీనిని కాంగ్రెస్ వ్యతిరేకిస్తున్నందున ఆ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పాలన్నారు.

**అభివృద్ధి వైపు ప్రజలు నిలువాలి..**

ఎన్నికలు సమీపించిన తరుణంలో బీజేపీ, కాంగ్రెస్ నేతల మాటలను ఎవరూ నమ్మొద్దని, ప్రజలు ఆలోచించి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న కేసీఆర్ వెంట నిలువాలని పల్లా రాజేశ్వర్‌రెడ్డి కోరారు. కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపిస్తే జనగామను అభివృద్ధికి కంచుకోటగా మారుస్తానని అన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబాకర్ లాంటి పథకాలు ప్రతి ఇంటికి అందాయని అన్నారు. కేసీఆర్ పథకాలు అందని ఇల్లు లేదన్నారు. ఎంపీ మాలోత్ కవిత మాట్లాడుతూ సీఎం కేసీఆర్ లంబాడీలకు పెద్దపీట వేశారని అన్నారు. తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి గిరిజనుల చిరకాల కోరికను నేరవేర్చారని తెలిపారు. మన తండా మన రాజ్యం అనే నినాదాన్ని నిజం చేసిన నేత వెంటే మనమందరం ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్, ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గద్దల నర్సింగరావు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్, నర్మెట, తరిగొప్పుల మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇమ్మడి శ్రీనివాస్‌రెడ్డి,సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రామిని శివరాజ్, సర్పంచ్‌లు జాల శ్వేత కిషన్, కున్సోత్ పావని జయరాంనాయక్, ముప్పిడి లక్ష్మీ ప్రతాప్, బానోత్ అనిత మంగనీయ, లకావత్ కిరణ్‌నాయక్, బానోత్ నీల లాలు, ఆమెడపు కమలాకర్‌రెడ్డి, బానోత్ శంకర్‌నాయక్, ఎంపీటీసీలు ఎర్పుల చైతన్య హెబ్నేజర్, బానోత్ లలిత సోమ్లా, చేర్యాల మార్కెట్ డైరెక్టర్ బావండ్లపల్లి రాజు, గ్రామ అధ్యక్షుడు జినుక రవి, మేడబోయిన రాజు, వస్పరి రాజు, పండుగ మల్లేశం, నాయకులు నీరేటి సుధాకర్, జంగిటి అంజయ్య, కంతి రాజలింగం, బెడుదం సుధాకర్, వంగ ప్రణీత్‌రెడ్డి, ఇట్టబోయిన రమేశ్, గద్దల విజయ్‌కుమార్, చేర్యాల సత్యనారాయణ, తుప్పుడు భిక్షపతి పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించాలి

- కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి రాజీవ్ కుమార్
- జిల్లా అధికారులకు ఆదేశాలు

జనగామ చౌరస్తా, అక్టోబర్ 30 : శాసన సభ ఎన్నికలను జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి రాజీవ్ కుమార్ జిల్లా అన్నారు. రాష్ట్ర శాసన సభ ఎన్నికల నిర్వహణపై సోమవారం న్యూఢిల్లీ నుంచి ఆయన జిల్లా ఎన్నికల సంఘం అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాజీవ్ కుమార్ మాట్లాడుతూ నవంబర్ 3న అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుందని, 3 నుంచి 10వ తేదీ వరకు అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ సమయంలో సమయ పాలన పాటించాలని, ఒకే గడియారం ఉండాలని పేర్కొన్నారు. ప్రతి అభ్యర్థికి తప్పనిసరిగా ఓటరు జాబితా వివరాలు అందించాలని తెలిపారు. స్వతంత్ర, ఎన్నికల సంఘం గుర్తింపులేని పార్టీల అభ్యర్థులకు గుర్తులు కేటాయించే సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తాజాగా అందుబాటులో ఉన్న ఫ్రీ గుర్తులను మాత్రమే వారికి కేటాయించాలన్నారు. నామినేషన్ ప్రక్రియ ముగిసిన తర్వాత అవసరమైన బ్యాలెట్ పేపర్ల తయారీ, బ్యాలెట్ యూనిట్లు, పోస్టల్ బ్యాలెట్లు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులందరి సమక్షంలో ఈవీఎం యంత్రాల రెండో ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టాలని ఆయన సూచించారు. పెండింగ్‌లో ఉన్న ఓటరు నమోదు దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సక్రమంగా జరిగేందుకు అవసరమైన ఓటరు స్లిప్పులను పంపిణీ చేయాలన్నారు. ఈవీఎం యంత్రాలు భద్రపర్చే స్ట్రాంగ్ రూమ్, పంపిణీ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల్లో ఎన్నికల సిబ్బందికి అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల జాబితా అభ్యర్థులకు, అన్ని రాజకీయ పార్టీలకు అందజేయాలని పేర్కొన్నారు. పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల అధికారి సీహెచ్ శివలింగయ్య, అధికారులు ఇస్మాయిల్, వినోద్ కుమార్, రాంప్రసాద్, దుర్గారావు, రవీందర్ పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ శివలింగయ్య, అధికారులు

यूनियन बैंक ऑफ इंडिया
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వరంగ సంస్థ

**అస్సెట్ రికవరీ శాఖ**
**#249/3RT, 1వ అంతస్తు, S.R. నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్ - 500 038.**

**ఇ-వేలం అమ్మకం ప్రకటన**

**(సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధన చూడండి)**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.**

దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(ల)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర మరియు బయానా కూడా దిగువ తెలియజేయబడినవి.

**రుణగ్రహీత పేరు మరియు చిరునామా : 1) M/s. VC కన్‌స్ట్రక్షన్స్** 6-3-1202/1203, మినిస్టర్స్ కాలనీ, కుందన్‌బాగ్, బేగంపేట్, హైదరాబాద్-500016 మరియు 2) **M/s.** VC **కన్‌స్ట్రక్షన్స్** ఇం.నం.1-2-414/4/A, గగన్ మహల్ కాలనీ, దోమల్‌గూడ, హైదరాబాద్-500029 మరియు 3) **M/s.** VC **కన్‌స్ట్రక్షన్స్** 6-3-347/9, ఫ్లాట్ నం.700 (పెంట్ హౌస్), రివేరా అపార్ట్‌మెంట్స్, ద్వారకాపురి కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్-500037. **పార్టనర్స్: 4) శ్రీ కె విజయ్ చందర్ రెడ్డి,** 6-3-1202/1203, మినిస్టర్స్ కాలనీ, కుందన్‌బాగ్, బేగంపేట్, హైదరాబాద్-500016. **5) శ్రీమతి కె. చందన** భర్త వి. జ్ఞాన రెడ్డి, 6-3-1202/1203, మినిస్టర్స్ కాలనీ, కుందన్‌బాగ్, బేగంపేట్, హైదరాబాద్-500016. 6) **శ్రీ కె విజయ్ చందర్ రెడ్డి** ఫ్లాట్ నం. 103, శ్రీ సాయి పసిఫిక్ టవర్స్ 8-3-318/11/4, ఇంజినీర్స్ కాలనీ, జెపి నగర్, యెల్లారెడ్డి గూడ, హైదరాబాద్-500073. **గ్యారంటార్ కమ్ తనఖాదారు: 7) శ్రీమతి కె. వసుమతి భర్త: కె. వెంకట రెడ్డి,** డి.నం.7-57/1, నామావరం కాలనీ -1, నల్లగొండ - 508213, **8) శ్రీ కె. కరుణాకర్ రెడ్డి,** 1-6-141/35/4/C, శ్రీరామ్ నగర్ స్ట్రీట్, శ్రీరామ్ నగర్ కాలనీ, వార్డు-11, సూర్యాపేట, నల్గొండ-508213. **9) శ్రీ వి. జ్ఞాన రెడ్డి,** డి.నం..1-2-365/20/E, ఫ్లాట్ నం: 202, హ్యాపీ హోమ్స్, దోమల్‌గూడ, హైదరాబాద్-500029.

స్థిర సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించుట ద్వారా రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం : 30.06.2023 నాటికి రూ. 4,61,49,956.82 పై. మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలు.

**విక్రయించబడు స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ**

**ఆస్తి నెం.1:** సేల్ డీడ్ 3276/2005, తేది: 26-11-2005 ప్రకారం శ్రీమతి కీసర వసుమతికి చెందిఉండి తెలంగాణ రాష్ట్రం - 506013, వరంగల్ జిల్లా, హన్మకొండ మండలం, ఎనుమాముల గ్రామం మరియు గ్రామ పంచాయతీ, కోటి లింగాల గుడి వద్ద సర్వే నం. 189/ఎలోని 638 చ.గజాల విస్తీర్ణం ఖాళీ ప్లాట్. సరిహద్దులు: ఉత్తరం: బి. విజయలక్ష్మి భూమి, దక్షిణం: 60 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: మెట్టు బ్రహ్మారెడ్డి ప్లాట్, పడమర: కోటిలింగాల దేవాలయానికి 30 అడుగుల వెడల్పు రోడ్డు.

**గమనిక: సేల్ డీడ్ 3276/2005, తేది: 26-11-2005 ప్రకారం భూమి విస్తీర్ణం 1210 చ.గజాలు. రోడ్ వెడల్పు తరువాత భూమి విస్తీర్ణం 638 చ.గజాలు.**

**రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం. : 3276/2005, తేది: 26.11.2005, SRO: వరంగల్**

**GPS కోఆర్డినేట్స్: 17.983771, 79.628587** — **తదుపరి వివరాలకు సంప్రదించండి: 9885333877**

**రిజర్వు ధర రూ. 1,00,00,000/- బయానా రూ. 10,00,000/- బిడ్ పెంపుదల రూ. 1,00,000/-**

**ఇ-వేలం తేది మరియు సమయం: 16-11-2023, మ॥12.00 గం. నుండి సా॥ 5.00 గం. మధ్య**
**(10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో) ఇ-వేలం వెబ్‌సైట్: www.mstcecommerce.com**

**బయానా మొత్తం దాఖలు కొరకు ఆఖరి తేది: వేలం సమయం వరకు**

**పై ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం: 10-11-2023న మ॥ 1.00 గం. మరియు సా॥ 5.00 గం. మధ్య**

అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు **https:"www.unionbankofindia.co.in, https:"www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp"**లో ఏర్పాటు చేయబడిన లింక్ చూడగలరు. రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ నియమాలు కొరకు దర్శించండి: **https:" www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp".** ఆసక్తిగల బిడ్డరు **అధీకృత అధికారులు** 249/3RT, 1వ అంతస్తు, మెయిన్ రోడ్, SR నగర్, హైదరాబాద్ – 500 038, తెలంగాణ వారిని సంప్రదించవచ్చును. మొబైల్ నం. 9391315006

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన**

పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.

**తేది: 26-10-2023,**
**ప్రదేశం: హైదరాబాద్**

**అధీకృత అధికారి**
**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ శాఖ.**